# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 25, సెప్టెంబర్ 2025


## 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్ ఉద్యోగులు జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ



* సీఎండీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఉత్తర్వులు విడుదల

**నస్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా విధుల్లో చేరి, 31 డిసెంబర్ 2024, అంతకు ముందు సంవత్సరకాలం సర్వీస్ పూర్తి చేసి, భూభూగర్భ గనుల్లో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో, సర్ఫేస్‌లో 240 మస్టర్లు పూర్తి చేసిన ఉద్యోగులను జనరల్ అసిస్టెంట్ కేటగిరి–1గా క్రమబద్ధీకరించడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రులతో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐఆర్ అండ్ పిఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు. రామగుండం2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి1 గా క్రమబద్ధీకరించడం జరుగుతుంది. భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో మిగతా 2లో..

## వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



* మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించడం కోసం వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ మిగతా 2లో..

## జోడేఘాట్‌ను సందర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**కెరిమెరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

జల్ జంగల్ జమీన్ కోసం అసువులు బాసిన కొమరం భీమ్ పురిటి గడ్డ జోడేఘాట్ బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జి సందర్శించి ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీమ్ కు పూలమాలవేసి నివాళులర్పించారు. త్వరలో జరిగే భీమ్ వర్ధంతి సందర్భంగా నిర్వహిం చే కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాలకు దెబ్బతిన్న బ్రిడి ల నిర్మాణ పనులను అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జైనూర్ మర్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వానాథ్ రావ్, కుమ్రము భీమ్ మనవడు కుంరం సోనేరావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆత్రం కుసుమ రావ్, మాజీ జడ్పీటీసీ ఆత్రం లక్ష్మణ్ రావ్, గ్రామ పటేల్ పెందోర్ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ జలపాతి, నాయకులు రాజు, ధర్ము, భీమ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.




## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

* ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మిషన్ భగీరథ గ్రిడ్ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గత ఐదు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు, కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని కోరుతూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ్మ, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారిలకు వేరువేరుగా వినతిపత్రాలు మిగతా







## కోల్ ఇండియా పోటీలకు బెల్లంపల్లి బాడీ బిల్డర్లు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మహారాష్ట్రలోని నాగపూర్‌లో అక్టోబర్ నెలలో జరగనున్న కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు బెల్లంపల్లి స్కై జిమ్ బాడీ బిల్డర్లు ఎంపికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి సిఈఆర్ క్లబ్‌లో మంగళవారం జరిగిన సింగరేణి కంపెనీ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి మిగతా 2లో..

## పాఠశాలలో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

* జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మూత్రశాలలు, బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలలు, విద్యుత్ సరఫరా, గదుల నిర్మాణాలు, అదనపు గదుల నిర్మాణాలు ఇతర పనులు వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి జూగా, మిగతా 2లో..



## 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్ ఉద్యోగులు జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

(మొదటిపేజీ తరువాయి)

241 మందికి, రామగుండం3, అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పొరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. అంతకుముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, ఎన్నికల సమయంలో కాంట్రాక్టు కార్మికులందరికీ పర్మనెంట్ చేస్తామని అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం ఎన్నికల తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించి ఈఎస్ఐ ఈపీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేయాలని, 20 బోనస్ కనీస వేతనం 26,000 సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పలు డిమాండ్లు చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి,తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా కన్వీనర్ చాపిడి బాలేష్, కో కన్వీనర్ షేక్ షకీర్,జంషాద్,కార్మికులు రఫిక్, భగవత్, పురుషోత్తం రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి జన్ మన్ పథకాల క్రింద చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో విద్యారంగంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

**నస్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

ఈ నెల 29న క్రిష్ణ కాలనీ శాంతి స్టేడియంలో నిర్వహించే ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను బుధవారం శ్రీరాంపూర్ ఏరియా ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా ఎస్వోటు జీఎం మాట్లాడుతూ, ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేస్తామని, స్టేడియం ముందు గల శివుని విగ్రహం దగ్గర నీటి కొలను ఏర్పాటు చేస్తామని, ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు, మొదటగా శాంతి స్టేడియంలోకి తీసుకు వచ్చిన బతుకమ్మకు బహుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, సివిల్ ఇంజనీర్ గుండె రావు, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ రాకేష్, సీనియర్ పిఒ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

శ్రీనివాస్ రావు దేశ్ పాండేతో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ డిఈ సజ్జత్ భాషా, ఈఈ లక్ష్మీనారాయణ, ఎఈఈ అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా పోటీలకు బెల్లంపల్లి బాడీ బిల్డర్లు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులైన జనగామ మొగిలి 75 కిలోల విభాగంలో, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు. అలాగే పులి శెట్టి కృష్ణ స్వామి 55 కిలోల విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా స్టైల్ జిమ్ లో శిక్షణ పొందుతున్నారు. కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన వీరిని జిమ్ కోచ్ పన్నాల సదానందం, జిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## కోల్ ఇండియాకు ఎంపికైన మందమర్రి ఏరియా క్రీడాకారులు

**మందమర్రి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ లెవెల్ బాడీబిల్డింగ్, వెయిట్లిఫ్టింగ్, పవర్లిఫ్టింగ్ కార్యక్రమం భూపాలపల్లి మినీ ఫంక్షన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని విజేతలకు మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ టోర్నమెంట్లో మందమర్రి ప్లేయర్స్ బత్తుల వెంకట స్వామి ఈఎఫ్ఎమ్, ఏరియావర్క్ షాప్, (95 కేజీ కేటగిరి) బాడీబిల్డింగ్లో, బెల్లం అరుణ్ పంప్ ఆపరేటర్, కాసిపేట్ 1 (79 కేజీ కేటగిరి) వెయిట్ లిఫ్టింగ్లో గోల్డ్ మెడల్స్ సాధించి కోల్ ఇండియాకు ఎంపిక కావడం జరిగింది. ఈ విషయమై మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్. రాధా కృష్ణ, ఎస్ఓటుజిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్లు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ, జియం ఆఫీస్) క్రీడల గౌరవ కార్యదర్శి, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, శాఖ శ్రీను జనరల్ కెప్టెన్, క్రీడాకారులు పాల్గొన్నారు.




## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు యాప్ రూపకల్పన

**- విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతిక పరంగా సౌకర్యంగా ఉండేలా టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. యాప్ రూపొందించడం జరిగిందని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాథోడ్ శేషారావు బుధవారం తెలిపారు. వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లే స్టోర్ ద్వారా టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. యాప్ను డౌన్లోడ్ చేసుకొని సేవలు పొందవచ్చని, 20 ఫీచర్లతో యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్, కన్స్యూమర్ గ్రీవెన్స్, సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్లైన్ పేమెంట్ హిస్టరీ, నూతన కనెక్షన్, లింక్ ఆధార్ మొబైల్, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్, నూతన కనెక్షన్ తీసుకోవడం, పేరు, లోడ్ మార్పు గురించి, పవర్ కనక్షన్ గైడ్ లైన్స్, టారిఫ్ డీటెయిల్స్, ఎనర్జీ సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్, ఫీడ్ బ్యాక్, మై అకౌంట్, వినియోగదారుల బిల్లు సమాచారం, వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు, కాంటాక్ట్ అస్ వంటి 20 ఫీచర్లను పొందుపరచడం జరిగిందని తెలిపారు. సందేహాలు, సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్లు 1800 425 0028, 1912 లో సంప్రదించవచ్చని, వినియోగదారులు 24/7 సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు.

## అడవి పందుల దాడిలో పత్తిపంట ధ్వంసం

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**



పెంచికల్ పేట్ మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన రైతు ఎల్లూరి శ్రీనివాస్ పత్తి చేనులో మంగళవారం రాత్రి అడవి పందులు దాడి చేసి పంటను నాశనం చేశాయి. కాయ దశలో ఉన్న పంటను తీవ్రంగా నష్ట పరిచడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ అటవీశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వేడుకొంటున్నాడు.

# మహిళాల ఆరోగ్యమే కుటుంబానికి మూలధారం

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్థ నారి శక్తి అభియాన్ పరివార్ శిబిరన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యధికారి తిరుమలేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళలఆరోగ్యమే కుటుంబానికి ములాధారం అని ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టమని రక్తహీనత నివారణకు గర్భిణులు బాలింతలు పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. 63 మందికి ఎముకలు కీళ్ల పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ హర్షిన్ సిబ్బంది పాల్గొన్నారు.

**వేమనపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.రాజేష్ సూచన మేరకు స్వస్థ నారి శక్తి అభియాన్ పరివార్ పథకంలో భాగంగా కేతనపల్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు రక్తహీనత బీపీ,షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. మహిళల ఆరోగ్యమే ఇంటింటా సౌభాగ్యం అని వారికి ఆరోగ్యంపై తగిన వైద్య సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి కీర్తి,ఏఎన్ఎం ఉమాదేవి, ఆశ దొబ్బల దేవిక సిబ్బంది పాల్గొన్నారు.





# పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## - ఎస్పీఎం జీఎం ఎంఎస్ గిరి



**కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మారుమూల గ్రామాల నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే సిర్పూర్ పేపర్ మిల్లు స్పర్శ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని ఎస్పీఎం జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి అన్నారు. సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సిఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా స్పర్ష సోషల్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని బురద గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 156 మందికి ఎస్పిఎం డాక్టర్ శశిధర్ రెడ్డి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అదే విధంగా వేంకటేశ్వర ఆప్టికల్ కంటి వైద్యుడు బియ్యాల వెంకటేష్ ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి మందులను అందజేశారు. శిబిరాన్ని సిర్పూర్ పేపర్ మిల్ జనరల్ మేనేజర్ గిరి సందర్శించి సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సిర్పూర్ పేపర్ మిల్లు స్పర్శ సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం డాక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజ నల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ భాస్కర్ పంత్ ,సిఎస్ఆర్ మేనేజర్ రేవతి, సభ్యులు సుశీల, శివ, పేపర్ మిల్లు వైద్య సిబ్బంది తన్నీరు విజయ్ కుమార్, కంటి పరీక్షల అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, మాజీ సర్పంచ్ స్వాతి, పొసెట్టి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.




## మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామ రక్ష

### - జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్

**జన్నారం,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున మంచిర్యాల జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రావ్య, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రీతి లు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలకు, చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి శ్రీరామరక్ష అని, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం బాగుంటుందని, స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం నిర్వహించే వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి హెల్త్ సూపర్వైజర్లు ఎం.ఎల్. హెచ్.పి లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన కార్యకర్త మునీర్ అనారోగ్య కారణాలతో మృతి చెందగా మృతిని కుటుంబ సభ్యులను బుధవారం మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల నాయకులు చౌదరి తిరుపతి, జాజిమోగ్గా శ్రీనివాస్, సాజీత్ ఉపాసి, సంజీవ్, రామన్న, నగునురి, శ్రీనివాస్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## తుంపెల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలి

### వాగు వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలతో నిరసన

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న తుంపెల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసేలా కార్తీక్ డిమాండ్ చేశారు. వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ గ్రామ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తుంపెల్లి పెద్దవాగు వద్ద లోలెవెన్ వంతెన ఉండడంతో అకాల వర్షాల కారణంగా వంతెనపై నుంచి వాగు ఉప్పంగి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ నుంచి తుంపెల్లి, మాలాన్ గొంది, శేఖర్గొంది, తిర్యానీ మండలానికి వెళ్లాలంటే ప్రజలు ఈ వంతెనను దాటే వెళ్లాలని, వర్షాకాలం నేపథ్యంలో రాకపోకులకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులువ వంతెన నిర్మించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తుంపెల్లి వాగు వద్ద హై లెవెల్ వంతెన నిర్మాణాన్నికి నిధులు మంజూరు చేసి నిర్మించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కుర్సంగే జంగు, సిడం సుద్దు, కుర్సంగే దేవ్రావు, ఆత్రం నైకు తదితరులు పాల్గొన్నారు.



## మొరం వేయించిన ఎమ్మెల్యే

**బోథ్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని చింతల్‌బోరి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దగూడ గ్రామనికి వెళ్లే రోడ్డు మొత్తం భారీ వర్షాలకు బురద మయంగా మారడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఆ గ్రామానికి వెళ్లాలంటే పిల్లవాగు దాటి వెళ్లాల్సిందే బ్రిడ్జి సహాయం కూడా లేకపోయింది. ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా చెప్పిన వెంటనే ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డుపై మొరం వేయించి తాత్కాలిక రోడ్డు పనులు చేయించారు. ఈ సందర్భంగా పెద్దగూడ గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కి యువ సైన్యం సభ్యులు గిత్తే విజయ్, రవికాంత్, ఈశ్వర్, ఓం ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.





## అంబరాన్ని అంటిన ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు

**బోథ్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఆడబిడ్డలను పుట్టింటికి ఆహ్వానించి సుఖసంతోషాలు ప్రసాదించాలని గౌరమ్మను పేర్చి పూజించి జరిపే పండగను మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో బోథ్, దన్నూర్ సెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు బతుకమ్మను పేర్చి ముగ్గులు వేసి రంగురంగుల పూలు అలంకరించి ఆటపాటలు చప్పట్లతో నృత్యాలు చేస్తూ ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు లలిత, అనిత, భువనేశ్వరి, తదితర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు .



## ప్రమాదానికి గురైన స్నేహితుడికి ఆర్థిక సహాయం

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన కాశిపాక వెంకటేష్ ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు దాతల సహకారంతో 14 వేల రూపాయలు సమాకూర్చి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమములో సామాజిక కార్యకర్త ఎలగందుల తిరుపతి, నాన్నయ్య, ప్రేమనందం పాల్గొన్నారు.

## పిల్లలను శిశు గృహంలో చేర్పించిన అధికారులు

**పెంచికల్ పేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామానికి చెందిన గోలేటి వెంకటి పెంటుబాయి కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా. వారికి ముగ్గురు పిల్లలు కలరు వారి అలానపాలన చూసుకునేవారు లేకపోవడంతో స్థానికులు బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించగా బుధవారం చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రవణ్ ముగ్గురు పిల్లలను శిశుగృహంలో చేర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శిశుగృహంలో క్షేమంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు.



# విదేశీ విద్యా నిధి పథకం కొరకు షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

### - మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్

నస్పూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త




2025-26 సంవత్సరానికిగాను విదేశీ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. యుఎస్ఏ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో చదవాలనుకునే షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు నవంబర్ 19వ తేదీ లోగా ఆన్ లైన్ లో www.telangana.epass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులములవారై ఉండాలని, వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, పిజి చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్./ ఐ.ఈ.ఎల్.టి.ఎస్./ జి.ఆర్.ఈ./ జి.ఎం.ఎ.టి. ఎక్కువ శాతం అర్హత, పాస్ పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా జాతీయ సేవా సమితి ఉత్సవం

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 24 రోజున ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా. కళాశాల ప్రిన్సిపల్ కే సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో యువత ముందుండాలని ప్రతి విద్యార్థి బాధ్యతగా, క్రమశిక్షణతో మెలగాలని ఎన్ఎస్ఎస్ పథకము నిర్వహించేటువంటి కార్యక్రమాలు అన్నింటిలో కూడా పాల్గొనాలని సూచించడం జరిగింది. యువత మారితేనే సమాజం మారుతుందనేటువంటి ఆలోచన ఎన్ఎస్ఎస్ మనకు కలిగిస్తుందని ఆయన కొని యాడరు. కాబట్టి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ నిర్వహించేటువంటి కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షిండే జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ సేవా దృక్పథం అనేది విద్యార్థి దశలోని అలవాటు పడాలని దేశ భవిత విద్యార్థుల చేతిలో ఉంది కాబట్టి వారు, సమాజానికి మేలు చేసే విధంగా పనులు చేయాలని సామాజిక సమస్యల పైన అవగాహన కలిగి ఉండాలని, ఎన్ఎస్ఎస్ నిర్వహించేటువంటి ప్రతి కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కే సునీల్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షిండే జ్ఞానేశ్వర్ అధ్యాపకులు వనజ, ప్రదీప్,నవీన్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, సుభాష్, రామారావు, భీమేష్, హైమద్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఆర్టీసీలో దసరా లక్కీడ్రా

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

దసరా పండుగ సందర్భంగా ఈనెల 27వ తేదీ నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు ఆసిఫాబాద్ బస్సు డిపో కు చెందిన బస్సుల్లో ప్రయాణం చేసే వారికి ప్రత్యేక లక్కీ డ్రా స్కీమ్‌ను అమలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీమ్ సూపర్ లగ్జరీ, లహరి బస్సులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. స్కీమ్‌కు సంబంధించి ఆసిఫాబాద్, కాగజ్నగర్ బస్టాండ్‌లలో లక్కీ డ్రా బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రయాణికులు బస్సు లో ప్రయాణం చేసిన తర్వాత ఆ టికెట్ వెనుక భాగంలో పేరు, చిరునామా, మొబైల్ నంబర్ వ్రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బాక్స్‌లో వేయాలని సూచించారు. ఈ లక్కీ డ్రా ను అక్టోబర్ 8న ఆదిలాబాద్ లోని రీజినల్ మేనేజర్ కార్యాలయంలో లక్కీ డ్రా ను తీయనున్నట్లు తెలిపారు. లక్కీ డ్రా లో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 25,000, ద్వితీయ బహుమతి రూ. 15,000, తృతీయ బహుమతి కింద రూ. 10,000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఫోక్సో కోర్టు పిపిగా శ్రీనివాస్

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫోక్సో కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా మహోల్కర్ శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తన నియామకానికి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో పాటు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం బాధ్యతలు చేపట్టడంతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## పరామర్శ

బోథ్, సెప్టెంబర్. 24 ప్రభాతవార్త

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు సుధీర్ ఇటీవల ఒక ప్రమాదంలో ద్విచక్ర వాహనం నుండి పడి గాయాలైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం వారిని పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాకేర గ్రామానికి చెందిన ఆడే అర్జున్, రాథోడ్ తుకారం, మృతి చెందారు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్, తదితరులు ఉన్నారు.



## ఆలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే

బోథ్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మండలంలోని సొనాల సూర్య నగర్ సాకేర గ్రామంలో బుధవారం దుర్గాదేవి ఆలయాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. అక్కడున్న మహిళలతో నృత్యాలు చేసి వారిని ఉత్సాహపరిచారు. అలాగే పోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని ఆలయానికి 30,000లు విరాళంగా అందజేశారు. అనంతరం దళిత మహిళలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, దివాకర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టీసీ ఉద్యోగాల నియామకంలో ప్రైవేటు హైర్ బస్ డ్రైవర్లకు 30 శాతం వెయిటేజ్ ఇవ్వాలి

### - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి దివాకర్

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఆర్టీసీలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లలో ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్లకు, ఔట్సోర్సింగ్ డ్రైవర్లకు 30 శాతం వెయిటేజ్ ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి దివాకర్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్లకు, ఔట్సోర్సింగ్ డ్రైవర్లకు 30 వెయిటేజ్ ఇవ్వాలని కోరుతూ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ ఆర్టీసీ సంస్థకు లాభాలు, ఆర్టీసీ సంస్థ అభివృద్ధి చెందడంలోనూ ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. నియామకాలు చేపట్టేటప్పుడు ఇతర శాఖల్లో లాగా ఆర్టీసీలో కూడా 30 మార్కుల నుంచి మొదటి ప్రాధాన్యత వీరికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉపేందర్, ప్రైవేట్ హైర్బస్ డ్రైవర్స్ యూనియన్ ఆసిఫాబాద్ (ఏఐటీయూసీ) డిపో అధ్యక్షుడు మాధుసూధన్, ఉపాధ్యక్షుడు భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్ఐ, కానిస్టేబుళ్లు

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త




బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుళ్లు ఎస్పి అఖిల్ మహాజన్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సంజయ్ కుమార్, కానిస్టేబుళ్లు శ్రీధర్ రెడ్డి, నిలేష్‌లకు ఆటో యూనియన్ తరుపున బుధవారం రోజు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చెప్పారు. ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోని ప్రజల మన్ననలు పొంది ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఆజామ్ ఖాన్ ఆటో డ్రైవర్లు గంగారెడ్డి, ఎ రాజు, ప్రవీణ్, జావిద్, గణేష్, రామేశ్వర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపండి

### - డీఎస్పీకి విన్నవించిన ఆర్టిఐ కార్యకర్తల బృందం

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కాగజ్‌నగర్‌కు చెందిన సమాచార హక్కు కార్యకర్తలు అష్రఫ్, అజీమ్ మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర జస్టిస్ యాక్సిస్ నెట్ వర్క్ సంస్థ, సమాచార హక్కు రక్షణ చట్టం 2005, సమాచార హక్కు కార్యకర్తల బృందం డీఎస్పీ వహీదోద్దీన్ విన్నవించారు. నిత్యం సమాచార హక్కు దరఖాస్తులు వేస్తు ప్రభుత్వంలో జవాబుదారి పెంపొందించుటకు, తద్వారా అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తున్నందున అష్రఫ్ పై దాడి జరిగే అవకాశం వున్నందున ప్రమాదంలో ఎమైన కుట్ర కోణం పై కూడా విచారణ జరపాలని కోరారు. సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి వివరించినట్లు సమాచార హక్కు కార్యకర్త లు సతీష్, పి.శంకర్, డా. కమలాకర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కార్యకర్తలు జస్టిస్ యాక్సిస్ నెట్ వర్క్ సభ్యులు సురేష్, నరేందర్, సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటి సభ్యులు కబీర్, లింగయ్య, ప్రవీణ్, కిరణ్, కృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం మండల కమిటీల ఎన్నిక

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

మున్నూరుకాపు సంఘం మండల యూత్ కమిటీ, జిల్లా హడక్ కమిటీలను ఆ సంఘం నాయకులతో కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారంజిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులుగా గజ్జల వినోద్, ప్రధానకార్యదర్శిగా ఏపూరి శ్యాంసుందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కమిటీ పదవీకాలం ముగిసిపోవడంతో జిల్లా హడక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఆసిఫాబాద్ నుండి గాజుల జక్కయ్య, గడ్డల శంకర్, చిట్ల నారాయణ, రెబ్బెన మండలం నుండి జగదం సత్యనారాయణ, గోలెం తిరుపతి, చింతలమానేపల్లి నుండి బల్లారపు రాజయ్య, పెద్దపల్లి శ్రీకాంత్, కౌటాల నుండి రాజయ్య, భాస్కర్, బెజ్జూర్ నుండి కిష్టయ్య, పెంచికల్పేట నుండి సాయి, తిర్యాని నుండి సంపత్, శంకర్, దహేగం నుండి సత్యనారాయణ, సతీష్ కుమార్, కాగజ్‌నగర్ నుండి గజ్జి రామయ్య, రాజయ్య, రాజశేఖర్, కిరణ్ కుమార్, శంకరమ్మ లను హడక్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరి ఆధ్వర్యంలో త్వరలోనే తాలుక, జిల్లా కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు.

